సాక్షి
అనకాపల్లి
ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024



సహస్ర తులసీదళార్చన

విశాఖ : కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు.



మహిళా కళాశాల అటానమస్

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి హోదా పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ మంజుల తెలిపారు.

గరిష్ఠం/కనిష్ఠం
38.8/27.5

వాతావరణం

తేలికపాటి జల్లులు లేదా ఒక మోస్తారు వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశముందని ఆర్ఏఆర్ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త వి.గౌరి తెలిపారు.

మా నమ్మకం నువ్వే జగన్!

చేసేదే చెప్పేలా.. చెప్పిందే చేసేలా మేనిఫెస్టో రూపకల్పన

రంగుల హామీలకు స్వస్తి చెప్పి.. ప్రజల సంక్షేమానికి పెద్దపీట

వైఎస్సార్‌సీపీ-2024 మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం

అందరికీ విద్య.. అందరికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం.. అందరికీ అభ్యున్నతి.. అన్నదాతకు భరోసా.. అన్ని రంగాలకూ సమ ప్రాధాన్యం.. చేసేదే చెప్పేలా.. చెప్పిందే చేసేలా రూపొందించినదే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో. అలవి కాని హామీలు లేవు.. గాల్లో మేడలు కట్టిస్తామన్న మాటలు లేవు.. ఉన్నదంతా ఒక్కటే ప్రజా సంక్షేమమే. సుపరిపాలనే ధ్యేయంగా 2019 నుంచి 2024 వరకూ అమలు చేసిన నవరత్నాల్ని మరింత కొత్త వెర్షన్‌తో ఏర్చి కూర్చి సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోని విడుదల చేశారు. ప్రతి పేదవాడికీ నేనున్నానని ధైర్యం చెప్పేలా.. ప్రతి రైతుకీ వ్యవసాయానికి భరోసా ఇచ్చేలా.. ప్రతి అవ్వకీ.. ప్రతి తాతకి.. చేయూతనందించేలా.. బిడ్డ చదువు కోసం అమ్మకు తోడు నిలిచేలా.. మేనిఫెస్టోని రూపొందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై అన్ని వర్గాల నుంచీ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబులా అబద్ధపు హామీలతో మభ్యపెట్టి.. మేనిఫెస్టోని మాయం చేసే కంటే.. నవరత్నాలతో అన్ని వర్గాలకూ ఆసరాగా నిలవడం అద్భుతమని అంటున్నారు. 14 ఏళ్ల కాలంలో ఏనాడూ చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పింది.. చేసిన దాఖలాలులేవనీ.. కానీ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం .. ఐదేళ్ల కాలంలో మేనిఫెస్టోలో ఉన్న ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారని కొనియాడుతున్నారు. వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై విభిన్న వర్గాల స్పందన ఇదీ... – సాక్షి, అనకాపల్లి



చిరుద్యోగులకు మేలు



సీఎం జగన్‌మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు చిరుద్యోగులకు మేలు చేసేలా ఉంది. ప్రస్తుత పథకాలన్నింటినీ యథావిధిగా కొనసాగిస్తూ కొన్ని పథకాల లబ్ధిని పెంచడం వల్ల పేదల బతుకులు మారి ఆర్థికంగా నిలబడతారు. రూ.25 వేల లోపు జీతం తీసుకుంటున్న చిరుద్యోగులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని ప్రకటించడం వల్ల లక్షలాది కుటుంబాలకు మేలు కలుగుతుంది. ఇన్నాళ్లూ వారు చిన్న ఉద్యోగులైనా నవరత్నాలు పొందలేకపోయారు. తాజా మేనిఫెస్టోలో జగన్‌మోహన్‌రెడ్డి అందుకు హామీ ఇవ్వడంతో వారిలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ముఖ్యమంత్రి నిర్ణయంతో ఇంటిల్లిపాదికీ ఏదో ఒక మేలు జరుగుతుంది. మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు చేసేదిలా ఉంది.

– చొప్పా బాబూరావు, న్యాయవాది, పెదమదీన, బుచ్చెయ్యపేట మండలం

చదువుకు ప్రోత్సాహం



మేం రజకులం. వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మాకు 7వతరగతి చదువుతున్న పాప ఉంది. పేదరికంలో ఉన్నా పాపకు మంచి చదువులు అందించాలన్నది మా ఆశ. గతంలో స్కూలుకు పంపాలంటే ఎంతో భారంగా ఉండేది. ప్రతి ఏటా జూన్ నెలలో బడులు తెరిచే సమయంలో అప్పు కోసం పరిగెట్టాల్సి వచ్చేది. జగన్ బాబు సీఎం అయ్యాక పిల్లలకు విద్యాకానుక కింద సామగ్రి అందజేయడంతోపాటు తల్లిదండ్రులకు అండగా అమ్మఒడి పథకం తీసుకువచ్చారు. ఇప్పుడు అది రూ.15 వేల నుంచి 17 వేలకు పెంచుతామని చెప్పారు. విద్యా దీవెన, వసతి దీవెన కొనసాగిస్తున్నారు. మాకు అంతకన్నా ఇంకేం కావాలి.

–మునగపాక రత్నం, విద్యార్థిని తల్లి, గంగాదేవిపేట

పది లక్షల బీమాతో ధీమాగా ఉంటాం



డ్రైవర్లకు పది లక్షలు బీమా అందిస్తున్నట్టు మేనిఫెస్టోలో ప్రకటించడం ఆనందంగా ఉంది. వేలాది మంది డ్రైవర్లు వాహనాల్లో ప్రయాణించేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబాన్ని బీమా నగదు ఆదుకుంటుంది. జగనన్న ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన బీమా పాలసీ వల్ల లక్షలాది మంది డ్రైవర్ల కుటుంబాలకు మేలు జరుగుతుంది. ముఖ్యమంత్రి జగనన్న మా డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడమే కాక పది లక్షల బీమా పాలసీ ప్రకటించడంతో ఆనందంగా ఉంది. డ్రైవర్లు అంతా వైఎస్సార్‌సీపీకి అండగా ఉంటాం.

– చల్లా మహేష్,డ్రైవర్, చిన అప్పనపాలెం, బుచ్చెయ్యపేట మండలం

వైఎస్ జగన్‌పై అందరికీ నమ్మకం



జగనన్న మాట ఇచ్చాడంటే ఎన్ని అడ్డంకులెదురైనా చేసి తీరుతాడనే నమ్మకం ఉంది.అలాగే రూ.25వేలు వరకు జీతం పొందే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయడం సాహసోపేతమైన నిర్ణయం. దీని వల్ల వేలాది మంది లబ్ధిపొందుతారు.అమలు సాధ్యమయ్యే హామీలే మేనిఫేస్టోలో చేర్చారు. ఇలాంటి నాయకుడిన్ని ఎప్పుడూచూడలేదు. గతంలోప్రకటించిన మేనిఫేస్టోను నూరు శాతం అమలు చేశారు. ఈ ఏడాది ప్రకటించిన మేనిఫేస్టోకూడా అలాగే అమలు చేస్తారన్న నమ్మకం ఉంది.

– కాకర వెంకటరావు, విశ్రాంత ఉద్యోగి, నక్కపల్లి

జగనన్న చేయూతతో చీరల షాపు



వైఎస్సార్ చేయూత కింద ఏడాదికి రూ.18,750 వంతున అందజేయడంతో మా ఊరిలో చీరల షాపు పెట్టాను. ప్రతి సంవత్సరం అందుతున్న సొమ్ముతో వ్యాపారాన్ని విస్తరిస్తూ నా కాళ్ల మీద నేను నిలబడ్డాను. మాలాంటి పేద కుటుంబాలు ఆర్థికంగా నిలబడేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుంది. ఈ పథకాన్ని కొనసాగిస్తానని జగనన్న చెప్పడం ఎంతో ఆనందదాయకం. ఇలాంటి కార్యక్రమాలతో మాలాంటి మహిళలకు అండగా నిలుస్తున్నారు. ఆయన రుణం ఎప్పటికీ తీర్చుకోలేం. అందుకే మరోసారి ఆయనే సీఎం కావాలని మా కోరిక.

–శిరిసోళ్ళ నాగమణి, లక్ష్మీపురం, చోడవరం

మేనిఫెస్టో జనరంజకం



నేతన్న నేస్తం ద్వారా నెలకు రూ.2వేల చొప్పున ఏడాదికి రూ.24వేలు ఇస్తున్నారు.ఈ పథకాన్ని మరో ఐదేళ్లు కొనసాగిస్తానని జగనన్న భరోసా ఇచ్చి నేతన్నల్లో ఆత్మస్థైర్యం నింపారు. **ఇంతకంటే కులవృత్తుల** వారికి ఏం కావాలి. జగనన్న మాట ఇచ్చాడంటే **తప్పడనే నమ్మకం పేద**ల్లో ఉంది. మేనిఫెస్టో జనరంజకంగా ఉంది.

–గౌరీ శంకర్, నేతకార్మిక నేత,పాయకరావుపేట

దళితవాడలకు మహర్దశ



500 జనాభా దాటిన దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తానని జగనన్న మేనిఫేస్టోలో ప్రకటించడం సాహసోపేతమైన నిర్ణయం. దళితులమందరం జగనన్నకు రుణపడి ఉంటాం. దళితులకు రాజ్యాధికారం అనేది జగనన్న దయవల్లే నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఇప్పటికే ప్రతి కులానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. నామినేటెడ్ పదవుల్లో కూడా రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. దళితులకు సముచిత స్థానం జగనన్న ప్రభుత్వంలోనే దక్కింది.

–సుందరలత, దళిత మహిళ, నక్కపల్లి

రైతులకు మరింత భరోసా



రైతుభరోసా ఆర్థికసాయాన్ని రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచడం ఆనందంగా ఉంది. ఐదేళ్లనుంచి క్రమం తప్పకుండా అన్నదాతలకు ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసే పరిస్థితినుంచి కాపాడారు. తాజాగా పెట్టుబడి సాయం కోసం ఇచ్చే నిధులను పెంచుతూ అన్నదాతలను ఆదుకోవడం అనేది ఒక జగనన్నకే సాధ్యం. మేనిఫేస్టోలో ప్రకటించారంటే కచ్చితంగా అమలు చేస్తారనే నమ్మకం అన్ని వర్గాల్లోను ఉంది.

–సఖిరెడ్డి వెంకటరమణ, రైతు, నక్కపల్లి

అన్ని వర్గాలకు మేలు



వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉంది. 2024 ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాల కొనసాగింపుతో పాటు కొన్ని పథకాల ఆర్థికసాయం పెంపునకు హామీ ఇచ్చారు.అవన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తారన్న నమ్మకం ప్రజలకు పూర్తిగా ఉంది.అర్హుకుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం శుభపరిణామం. మరోసారి వెఎస్సార్‌సీపీకే ప్రజలు పట్టం కట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

– కొల్లూరి నాగేశ్వరరావు, పురోహితుడు,కొక్కిరాపల్లి, యలమంచిలి మండలం

న్యూస్‌రీల్

'విద్యాకానుక' స్టాక్ పాయింట్లను సందర్శించిన డీఈవో



అచ్యుతాపురం కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో వెంకట లక్ష్మమ్మ

అచ్యుతాపురం: జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ శనివారం అచ్యుతాపురం మండలంలో పర్యటించారు. విద్యా కానుక కిట్లను భద్రపరిచే అచ్యుతాపురం ఉన్నత పాఠశాలలో పరిస్థితులను సమీక్షించారు. స్టాక్ పాయింట్లో వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సీఆర్ఎంటీ, పీటీఐలతో మాట్లాడారు. అచ్యుతాపురం కస్తూరిబా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న రెమిడియల్ శిక్షణ తరగతులను పరిశీలించారు. భోజన వసతుల పట్ల ఆరా తీశారు. వేసవి కాలంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంఈవో దేవరాయలు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష



ప్రవేశపరీక్ష రాస్తున్న విద్యార్థులు

అనకాపల్లి: మహాత్మా జ్యోతిబాపూలే(బీసీ గురుకులాలు) విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా జరిగింది. స్థానిక గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయ రహదారిలో గల గురుకుల పాఠశాల ఆవరణలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 200 మందికి గాను 157మంది విద్యార్థులు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి పరీక్షకు హాజరైనట్టు తెలిపారు.

30న జెడ్పీ సమావేశం

మహారాణిపేట: జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం, ఒకటి నుంచి ఏడు వరకు స్థాయీ సంఘాల సమావేశాలు ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.పోలినాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి జెడ్పీ చైర్‌పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి ఒకటి నుంచి ఏడో స్థాయీ సంఘాల సమావేశాలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సర్వసభ్య సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశాలకు సభ్యులందరూ హాజరుకావాలని కోరారు.

ప్రజాహితమే మా ధ్యేయం



వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న వైవీ సుబ్బారెడ్డి, పక్కన ముత్యాలనాయుడు, భరత్‌కుమార్

- వలస పక్షులను తరిమికొట్టండి
- స్థానిక నేతలనే గెలిపించండి
- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి

తుమ్మపాల: త్వరలో జరగనున్న ఎన్నికలు పేదలకు ధనికులకు మధ్య పోరాటమని, రాజకీయ వ్యాపారం కోసం వచ్చిన వలస పక్షిని తరిమికొట్టాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో తుమ్మపాలలో వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమం అందిస్తూ నాలుగేళ్ల 10 నెలల్లో ఎక్కడా అవినీతికి తావు లేకుండా సేవలందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదన్నారు. సామాన్యుల పక్షాన నిలిచి వారి బతుకుల్లో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ధనికుల అండతో రాజకీయాలు చేస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను తరిమికొట్టి, పక్కా లోకల్ నేతలైన వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు విజయం అందించాలన్నారు. అందరికీ అందుబాటులో ఉండే బూడి ముత్యాలనాయుడిని ఎంపీ అభ్యర్థిగా, 25 ఏళ్లుగా ఇక్కడ సేవలందిస్తున్న రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన మలసాల భరత్‌కుమార్‌ను అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం జగన్ నిలబెట్టారని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఇద్దరినీ గెలిపించాలని కోరారు.

వారిది రాజకీయ వ్యాపారం

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం

ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందించారన్నారు. భరత్‌కు ఓటేస్తే మనలో వాడిగా కలిసిపోతారని, 15 ఏళ్ల తర్వాత కనిపించిన అభ్యర్థిని నమ్మవద్దని చెప్పారు. వైఎస్సార్ ఎంతో నమ్మి ఆ పెద్ద మనిషిని 2004లో ఎమ్మెల్యేగా గెలిపించడమే కాక మంత్రి పదవి కూడా ఇచ్చారని, ఇప్పుడు ఆయన ప్రత్యర్థి పార్టీలతో జతకట్టారన్నారు. కడప జిల్లాలో పోటీ చేసి గెలవలేని సీఎం రమేష్‌ను బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఇక్కడకు తీసుకుచ్చి వ్యాపార లావాదేవీలు చేస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మంచి జరిగితేనే ఓట్లేయమని చెప్పగల నికార్సయిన ప్రజా నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతు కుటుంబంలో పుట్టిన తన ద్వారా ఇక్కడి ప్రజలకు మంచి చేయలనే సంకల్పంతోనే తనకు అవకాశం కల్పించారన్నారు. ఎప్పుడూ కత్తులు దూసుకునే దాడి, కొణతాల ఇన్నాళ్లూ అనకాపల్లిని పంచుకున్నారని, ఇప్పుడు తనకు అవకాశం రావడంతో 35 ఏళ్ల కక్షలను పక్కన పెట్టి ఒక్కటయ్యారని, ఇక్కడి రాజకీయాలను మార్చవలసిన సమయం వచ్చిందన్నారు. 40 ఏళ్ల పాటు పాలించిన ఇద్దరు నాయకులు ఈ ప్రాంతంలో ఒక్క కంపెనీ కూడా పెట్టలేకపోయారన్నారు. తనకు అవకాశం కల్పిస్తే 30 రోజుల్లో యువతకు ఉపాధి కలిగేలే కార్యాచరణ చేపడతానన్నారు. ఎంపీ బీవీ.సత్యవతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పాలిసెట్‌కు 98 శాతం హాజరు



కశింకోటలోని ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న పాలిసెట్ పరీక్ష

తుమ్మపాల, కశింకోట: పాలిసెట్-2024 కామన్ ఎంట్రన్స్ పరీక్షకు 9,014 మంది (98 శాతం) విద్యార్థులు హాజరయ్యారని జిల్లా కోఆర్డినేటర్ ఐ.వి.ఎస్.ఎస్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అనకాపల్లి డివిజన్‌లో 16, నర్సీపట్నం డివిజన్‌లో 11 కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పేర్కొన్నారు. బాలురు 5,375, బాలికలు 3,639 పరీక్ష రాశారు. కశింకోటలోని రాజీవ్‌గాంధీ ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షకు 288 మంది హాజరయ్యారు. నర్సీపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సాంకేతిక విద్యాశాఖకు చెందిన ఐ.ఉమాలలిత పర్యవేక్షణ అధికారిగా వ్యవహరించారు.

ఓటింగ్ శాతం పెంచేలా
పార్టీలు సహకరించాలి




రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు దల్జీత్ సింగ్ మంగత్, పక్కన జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

- అధికారులు నియమావళి పక్కాగా అమలు చేయాలి
- అంబులెన్సులు, బ్యాంకుల వాహనాలను కూడా తనిఖీ చేయండి
- ఎన్నికల పరిశీలకుడు దల్జీత్ సింగ్ మంగత్ ఆదేశాలు

తుమ్మపాల : జిల్లాలో క్షేత్ర స్థాయి వరకు ఎన్నికల నిబంధనలు పక్కాగా అమలు చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు దల్జీత్ సింగ్ మంగత్ రాజకీయ పార్టీలు, అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు ఉత్సాహంగా నిర్భయంగా ఎక్కువ శాతం పోలింగ్‌లో పాల్గొనేలా రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఇప్పటి వరకు చేపట్టిన చర్యలపై సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. ఈవీఎంలు, వీవీపాట్లపైన ఏమైనా సందేహాలుంటే చెప్పాలన్నారు. నగదు తనిఖీల్లో భాగంగా బ్యాంకు వాహనాలు, అంబులెన్స్‌లను కూడా తనిఖీ చేయాలన్నారు. జిల్లా స్వరూప స్వభావాలు, అసెంబ్లీ నియోజకవర్గాలు, ఓటర్ల వివరాలను నిబంధనల అతిక్రమణలపై చేపట్టిన చర్యలను గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి ఎన్నికల పరిశీలకులకు వివరించారు. జిల్లాలో ఒక పార్లమెంటు, 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక ఉమ్మడి నియోజకవర్గం ఉన్నట్టు తెలిపారు. జిల్లాలో ఆరుగురు సభ్యులు పరిశీలకులుగా ఉన్నారన్నారు. జిల్లాలో 1,529 పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు మొత్తం 12,89,371 మంది ఉండగా, వారిలో పురుషులు 6,27,321 మంది, స్త్రీలు 6,62,022 మంది కాగా 28 మంది థర్డ్ జండర్ ఉన్నారని, కొత్తగా ఓటు హక్కు పొందినవారు 34,112 మంది ఉన్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, దుర్భర ప్రాంతాల పోలింగ్ కేంద్రాలు, పూర్తి సౌకర్యాలపై తీసుకున్న చర్యలను తెలియజేశారు. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో పోలీసు చెక్ పోస్టులు, ఇప్పటి వరకు పట్టుబడిన అక్రమ మద్యం, గంజాయి, మత్తు పదార్థాల గురించి తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో గల కమాండ్ కంట్రోల్ రూమ్, ఎంసీఎంసీ, ఎంసీసీ వీడియో వీవింగ్, మీడియా విభాగాలను ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్ డాక్టర్ రాకేష్‌కుమార్, కె.మోహన్ ఎం.దహికర్, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు ఎ.చిన్నికృష్ణ, హెచ్.వి.జయరామ్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.హేమంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.తాతయ్యబాబు, జి.చిన్నారావు, కె.హరనాథబాబు, అల్లురాజు, గొర్లి సూరిబాబు, గంటా శ్రీరామ్, వి.రమేష్ పాల్గొన్నారు.

రెప్పపాటులో విషాదం





ప్రమాదానికి గురైన కారు, దాంట్లో చిక్కుకున్న మృతదేహాలు (ఇన్‌సెట్) ఘటనా స్థలం వద్ద రోదిస్తున్న మృతుల కుటుంబ సభ్యులు



మృతురాలు వెంకటలక్ష్మి (ఫైల్)



మృతుడు మధుకర్ (ఫైల్)



మృతుడు దాడి గగన్ (ఫైల్)

- వెదుళ్లపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- టైరు పేలి కంటైనర్ లారీని ఢీకొన్న కారు
- ముగ్గురు దుర్మరణం, ఒకరికి గాయాలు
- మృతులు విశాఖ నగరవాసులు

నక్కపల్లి : తాము ప్రయాణిస్తున్న కారు యమదూతలా మారింది..టైరు రూపంలో యమపాశం విసిరింది..జాతీయ రహదారిపై వెదుళ్లపాలెం వద్ద జరిగిన ఘోర ప్రమాదం రెప్పపాటులో ముగ్గురి ప్రాణాలు హరించింది. రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. వివరాలివి. విశాఖపట్నంలోని ఎన్ఏడీ, గోపాలపట్నం ప్రాంతాలకు చెందిన నలుగురు కారులో శనివారం ఉదయం కాకినాడ బయలు దేరారు. శరగడం వెంకటలక్ష్మి (37) ఈమె తన కొడుకు వికాస్, మేనమామ కొడుకు దాడి గగన్ (15)లతో కలసి వ్యక్తిగత పనిమీద కారులో కాకినాడ బయలుదేరారు. వీరితో పాటు వికాస్‌కు స్నేహితుడైన సుంకర మధుకర్(27) కూడా వారితో ప్రయాణమయ్యాడు. పాయకరావుపేటలో వెంకటలక్ష్మి తల్లిని చూసి అక్కడ నుంచి కాకినాడ వెళ్లాలనుకున్నారు. కారు వెదుళ్లపాలెం జంక్షన్ వద్దకు చేరుకునే సరికి హఠాత్తుగా టైరు పేలడంతో అదుపు తప్పిన కారు డివైడర్‌ను ఢీకొట్టి అవతల రూట్లోకి దూసుకుపోయింది. తుని నుంచి విశాఖ వైపు వెళ్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టడంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జయింది. ఈ ఘటనలో కారులో కూర్చొన్న వెంకటలక్ష్మి, దాడి గగన్, సుంకర మధుకర్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.ప్రమాద తీవ్రతకు కారు టాప్ పైకి లేచి పోయింది. డోర్లు ఊడిపోయాయి. ప్రమాదంలో వికాస్ ప్రాణాలతో బయటపడ్డాడు. తీవ్ర గాయాలపాలైన అతన్ని నక్కపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

రెండు నెలల్లో జర్మనీ వెళ్లాల్సి ఉండగా....

వికాస్ స్నేహితుడైన మధుకర్ విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మెకానికల్ విభాగంలో అప్రెంటీస్ చేస్తున్నట్టు తెలిసింది. అతను రెండు నెలల్లో ఉన్నత చదువు, ఉద్యోగం కోసం జర్మనీ వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకున్నాడు. ఇంతలోనే మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో కబళించి అనంత లోకాలకు తీసుకెళ్లిపోయింది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు హుటాహుటిన నక్కపల్లి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు దుర్మరణం పాలవడంతో విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబ సభ్యులు పాయకరావుపేట, ఎన్ఏడీ గోపాలపట్నం ప్రాంతాల నుంచి సంఘటన స్థలానికి చేరుకుని రోధించారు. కారులో చిక్కుకున్న మృతదేహాలను స్థానికుల సాయంతో పోలీసులు బయటకు తీసి పోస్టుమార్టం కోసం నక్కపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ విజయ్‌కుమార్ తెలిపారు.



నక్కపల్లి ఆస్పత్రి వద్ద బొడ్డేడ ప్రసాద్

మృతులు బొడ్డేడ బంధువులు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు అనకాపల్లి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌కు సమీప బంధువులు, విషయం తెలుసుకున్న ప్రసాద్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోలీసుల సాయంతో నక్కపల్లి ఆస్పత్రికి తరలించారు.



చల్లచల్లగా.. : బుచ్చెయ్యపేట మండలం కేపీ అగ్రహారంలో అక్కాచెల్లెమ్మలకు శీతలపానీయాలిచ్చి ఆప్యాయంగా పలకరిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



మేమంతా సిద్ధం: నక్కపల్లి మండలం చినతీనార్లలో ఎన్నికల ప్రచారంలో పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, పార్టీ శ్రేణులు



నా ఓటు నీకే : నర్సీపట్నంలోని 19వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్‌కు నమస్కరిస్తున్న మహిళ



ఇదిగో పత్రం : అనకాపల్లి పట్టణంలోని పూల్‌బాగ్ రోడ్డు దళిత కాలనీలో ఆటోవాలాకు కరపత్రం ఇస్తున్న బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి సూదికొండ మాణిక్యాలరావు

సీఎం సభను విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే ధర్మశ్రీ పిలుపు



వైఎస్సార్‌సీపీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్న రోడ్డుషో, సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో చోడవరం మండల వైఎస్సార్ సీపీ నాయకులు, ముఖ్యకార్యకర్తలతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చోడవరం వస్తున్నారని చెప్పారు. సోమవారం ఉదయం 8.30గంటలకు చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద రోడ్డుషో, భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సభకు చోడవరం నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు, రైతులు హాజరు కావాలని కోరారు. సభకు వచ్చే వారికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడు శరగడం చినఅప్పలనాయుడు, రాష్ట్రకార్యదర్శి ఏడువాక సత్యారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు అండగా ప్రభుత్వం



డి.దుర్గాభవాని కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి: పోలీసు శాఖలో అంకితభావంతో విధులు నిర్వహించిన సిబ్బందికి గుర్తింపు ఉంటుందని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. ఇటీవల నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉమెన్ పీసీ డి.దుర్గాభవాని తల్లి చందకరాధకు అడిషినల్ కార్పస్ ఫండ్ నుంచి రూ.లక్ష చెక్కును శనివారం ఆయన తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో వివిధ కారణాలతో మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తుందన్నారు. అడిషినల్ ఎస్పీ బి.విజయభాస్కర్, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో బి.శారద పాల్గొన్నారు.

బాబాయ్‌ను గెలిపించు స్వామీ..

- పాత తంగేడులో దుర్గామల్లేశ్వర సేవలో వర్ధమాన హీరో ఆకాష్ పూరీ



స్వామికి నమస్కరిస్తున్న ఆకాష్ పూరీ

కోటవురట్ల: వర్ధమాన హీరో, సినీ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరీ శనివారం పాత తంగేడులో సందడి చేశారు. ఇక్కడ నూతనంగా నిర్మించిన దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం స్థానిక యువకులతో సెల్ఫీలు దిగారు. పరిచయస్తులు, బంధువులు ఆకాష్ పూరీతో కాసేపు ముచ్చటించారు. తాను నటిస్తున్న, ఒప్పుకున్న సినిమా కబుర్లు వారితో పంచుకున్నారు. ఆకాష్ పూరీ మాట్లాడుతూ తన బాబాయ్ పెట్ల ఉమాశంకర గణేష్ నర్సీపట్నం నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావడంతో ఆయన గెలుపులో తాను భాగస్వామి కావాలనే ఉద్దేశంతో వచ్చినట్టు తెలిపారు. ఫ్యాను గుర్తుపై ఓటేసి బాబాయ్ ఉమా శంకర గణేష్‌ను గెలిపించాలని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్టు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తన బాబాయ్‌ను గెలిపిస్తాయన్న ధీమా వ్యక్తం చేశారు. చాలా సింపుల్‌గా, సౌమ్యంగా అందరితో కలిసిపోయే మంచి వ్యక్తిత్వం కలిగిన బాబాయ్ గెలుపు తథ్యం అన్నారు. సీఎం జగన్ సహకారంతో నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో తక్కువ కాలంలోనే బాబాయ్ తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి బాబాయ్ గణేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అన్ని వర్గాలకు మేలు చేసే మేనిఫెస్టో

- జగన్ మాటిచ్చారంటే నెరవేరుస్తారు
- సినీనటుడు జోగినాయుడు



చెర్లోపాలెంలో మాట్లాడుతున్న సినీ నటుడు జోగినాయుడు

నాతవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని సినీ నటుడు ఎల్.జోగినాయుడు అన్నారు. శనివారం ఆయన తన స్వగ్రామం చెర్లోపాలెంలో మాట్లాడుతూ 2019 మేనిఫెస్టో హామీలన్నీ కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ 99 శాతం అమలు చేశారన్నారు. ఇప్పుడు ఇస్తున్న పథకాల్లో ఏ ఒక్కటీ రద్దు చేయకుండా తాజా మేనిఫెస్టో ఉందన్నారు. సీఎం జగన్ మాట ఇచ్చాడంటే ప్రతి హామీని నెరవేర్చుతారని, అది ప్రజలకు సైతం తెలుసన్నారు. చంద్రబాబునాయుడులా మోసం చేయడం చేతకాదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులు దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టో రూపకల్పన చేసినట్లుగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇటీవల రాయలసీమ, ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో మేమంతా సిద్ధం బస్సు యాత్రలో తాను కూడా పాల్గొనన్నారు. ఆయా ప్రాంతాల్లో సామన్యులు చెప్పిన మాటలే ప్రస్తావిస్తున్నాని అన్నారు. వైఎస్సార్‌సీపీ గొలుగొండ మండలం సీనియర్ నాయకుడు కొల్లి శ్రీను పాల్గొన్నారు.

నేటి ఏపీ సెట్‌కు ఏర్పాట్లు

ఏయూక్యాంపస్ : ఏపీ సెట్‌కు జిల్లాలో ఏర్పాట్లు చేసినట్లు మెంబర్ సెక్రటరీ ఆచార్య జి.ఎం.జె.రాజు తెలిపారు. జిల్లాలో 20 కేంద్రాల్లో ఆదివారం జరగనున్న ఈ పరీక్షకు 9,311 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి



కొరుప్రోలులో జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన యువకులు

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కన్నబాబు రాజు, పక్కన డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ

ఎస్.రాయవరం: నిజం మాత్రమే చెప్పే నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. కొరుప్రోలులో జనసేన పార్టీ నుంచి మందపాటి కామరాజు, పినపాత్రుని సురేంద్ర, కొర్లబండి వెంకటకృష్ణ, దాసరి చిన్న,కలగా నాని,సిగిరెడ్డి హరీష్ తదితరులు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి బొడ్డేడ ప్రసాద్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన సహకారం అందిస్తారని యువతకు, నిరుద్యోగులకు సీఎం వైఎస్ జగన్‌పై నమ్మకం పెరిగిందని, అందువల్ల పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కొరుప్రోలు పీఏసీఎస్ చైర్మన్ చేకూరి శ్రీరామచంద్రరాజు, పార్టీ నాయకులు కోరా జగదీష్, శ్రీపతిరాజు,జిల్లా మత్యకార సంఘ అధ్యక్షుడు మాతా గురునాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన సెజ్ కాలనీ వాసులు

అచ్యుతాపురం: మండలంలోని ఎస్ఈజెడ్ కాలనీకి చెందిన పలువురు వైఎస్సార్ సీపీలోకి చేరారు. శనివారం కొండకర్ల గెస్ట్ హౌస్‌లో టీడీపీకి చెందిన వారికి ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. నొల్ల అప్పలనాయుడు, నొల్ల దేముడు, నొల్ల ప్రసాద్, రాజు, గేదె కరుణ, సూరంపూడి అప్పారావు, సూరంపూడి చిన్న, దేముడు, కొండయ్య, రాజులు వైఎస్సార్ సీపీలో చేరారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, దేశంశెట్టి శంకర్‌రావు, కోన బుజ్జి, పిన్నమరాజు వాసు, చేకూరి శ్రీనివాసరాజు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

పొలం బావిలో ఈతకు దిగి మృత్యువాత

దేవరాపల్లి: విశాఖ నగరం వేపగుంటకు చెందిన సింగూరు రవికుమార్ (45) అనే విలేకరి పొలం బావిలో ఈతకు దిగి మృతి చెందాడు. ఈ ఘటన దేవరాపల్లి మండలం ముషిడిపల్లిలో శనివారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మృతుడు సోదరుడు సుధాకర్ కథనం మేరకు... మృతుడు రవికుమార్ వేపగుంటలోని ఒక స్థానిక పత్రికలో విలేకరిగా పనిచేస్తున్నాడు. అన్నదమ్ములిద్దరూ కలిసి తమ ద్విచక్ర వాహనంపై ముషిడిపల్లి శివారు కొటాన వారి కల్లాలు సమీపంలో విశ్రాంత ఉపాధ్యాయుడు దార్ల సత్యారావు పొలానికి వచ్చారు. సదరు విశ్రాంత ఉపాధ్యాయుడు వారితో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత తన పొలం పనిలో నిమగ్నమయ్యాడు. అన్నదమ్ములిద్దరూ అక్కడ సమీపాన బావిలో స్నానానికి దిగి కొద్ది సేపు ఈత కొట్టారు. రవికుమార్ బావిలో మెట్టుపై కూర్చొని ఉండగా, తమ్ముడు సుధాకర్ బయటకు వచ్చేశాడు. తన అన్నను కూడా వచ్చేయాలని పిలిచాడు. ఎంతకీ పలకకపోవడంతో వెళ్లి చూడగా అందులో కనిపించలేదు. ఒకవేళ మునిగిపోయి ఉంటాడని అనుమానంతో సమీప రైతులతో కలిసి వెతకగా, మృతదేహం బయటపడింది. సంఘటన స్థలాన్ని ఎస్ఐ డి.నాగేంద్ర పరిశీలించారు. మృతుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య అనురాధ, కుమారులు విహాన్, భన్సీ ఉన్నారు. ఇతడి కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉండగా, రవికుమార్ తన తండ్రి జగన్నాథంతో కలిసి వేపగుంటలో ఉంటున్నాడు.



సింగూరు రవికుమార్ మృతదేహం

191 పశువులు స్వాధీనం

పాయకరావుపేట : అక్రమంగా రవాణా జరుగుతున్న 191 పశువులను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ బి.జోగారావు తెలిపారు. నక్కపల్లి నుంచి తుని వైపు వెళ్తున్న వాహనాలను తనిఖీ చేయగా సీతారాంపురం, నామవరం వద్ద జాతీయ రహదారి పై 3 కంటైనర్లలో రవాణా జరుగుతున్న 191 పశువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటిలో ఒక పశువు మరణించగా, శవ పరీక్ష నిమిత్తం వెటర్నరీ డాక్టర్‌కి తెలియజేయడం జరిగిందన్నారు. మిగిలిన 190 పశువులను పెందుర్తి వద్ద నున్న గోశాలకు పంపించడం జరిగిందన్నారు. కంటైనర్లను స్వాధీనం చేసుకుని, డ్రైవర్లపై కేసు నమోదు చేశామన్నారు.



స్వాధీనం చేసుకున్న పశువులు

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

అనకాపల్లి: ఇంటి నుంచి వెళ్లిన వివాహిత అదృశ్యమైనట్లు పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. సీఐ శంకరరావు వివరాల ప్రకారం... స్థానిక మిరియాల కాలనీకి చెందిన దిమిలి అశ్వనీ గత నెల 20వ తేదీ రాత్రి నుంచి కనిపించకుండా పోయిందని, ఆమె భర్త శ్రీనివాసరావు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

క్లుప్తంగా

నేడు నారాయుడుపాలెంలో విగ్రహప్రతిష్టాపన

మునగపాక: మండలంలోని నారాయుడుపాలెంలో నూతనంగా నిర్మించిన సీతారామ స్వామి ఆలయంలో ఆదివారం విగ్రహప్రతిష్టాపనోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7.25 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి సేవగరిడీలు, చిటికలు,కోలాటం వంటి సాంస్కృతిక ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

దత్తక్షేత్రంలో ప్రత్యేక పూజలు

అనకాపల్లి: జీవీఎంసీ విలీన గ్రామం సిరసపల్లి చింతామణి గణపతి దత్తక్షేత్రంలో మూలవిరాట్‌కు ఆలయ వ్యవస్థాపకులు ఆంజనేయరాజులు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అనకాపల్లి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి 1 గంట వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు ఆశాఖ ఈఈ కె.రాజశేఖర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డి–2సెక్షన్ పరిధిలో సాగిసుబ్బరాజువీధి, గౌరీసంఘం, శతకంపట్టు, దిబ్బవీధి, రైతుసంఘంవీధి, అరుంధతి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని వినతి



స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేస్తున్న జగన్

మునగపాక: రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేలా అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ శనివారం వీఎంఆర్‌డీఏ అధికారికి వినతి అందజేశారు. అనకాపల్లి జాతీయ రహదారి నుంచి అచ్యుతాపురం వరకు ఉన్న రహదారిపై జరుగుతున్న శాశ్వత పనుల్లో భాగంగా గ్రామాల కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 3,471 బెల్లం దిమ్మలు వచ్చాయి

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	3,550	4,590
రెండో రకం	3,490	4,140
మూడోరకం	3,250	3,540

అనకాపల్లి సినిమాలు

ప్రాజెక్టు	: రాజా
పారిజాత పర్వం	: సత్యనారాయణస్క్రీన్-1
టెనెంట్	: సత్యనారాయణస్క్రీన్-2
గీతాంజలి	: షిర్డీసాయి
ఫ్యామిలీ స్టార్	: పర్తిసాయి
రత్నం	: వెంకటేశ్వర
పారిజాత పర్వ్మం	: శ్రీసత్య
డీజే టిల్లు-2	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 61 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-12 యూనిట్లు, బి పాజిటివ్-21 యూనిట్లు, ఒ పాజిటివ్-26 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 396 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 305 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ 08924223595)ని సంప్రదించవచ్చు.



అదే సంకల్పం.. అదే తపన

- పేదల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో
- పథకాల కొనసాగింపుపై సర్వత్రా హర్షం

నమ్మి ఓటేస్తే చంద్రబాబు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. పార్టీ మేనిఫెస్టోని చెత్తబుట్టలో పడేశారు. దీంతో 2019 ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారు. ఎన్నడూ లేని విధంగా చాలా మంది లబ్ధిపొందారు. బడుగుల జీవితాలకు భరోసా ఏర్పడింది. ఇప్పుడు కూడా పేదలపై అదే ప్రేమ, వారిని ఇంకా ఆదుకోవాలన్న తపన... మరింత మేలు చేయాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టో రూపొందించి, విడుదల చేశారు. అందరికీ మేలు చేసే విధంగా ఉన్న మేనిఫెస్టోపై అన్నివర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జగన్ అంటేనే ఓ నమ్మకమని.. ఆయన చెబితే చేస్తారని.. చేయలేకపోతే చెప్పరని.. ఆయన నిజమైన మేనిఫెస్టోను ప్రకటించారని పలువురు అభిప్రాయపడ్డారు.

– కశింకోట/మునగపాక/రాంబిల్లి

మాటిస్తే అమలు ఖాయం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారంటే అది అమలు జరిగి తీరుతుంది. ఎన్నికల మేనిఫెస్టోలో రైతు భరోసా కింద రైతులకు అందించే ఆర్థిక సాయాన్ని రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది అన్నదాతలకు మేలు చేస్తుంది.

–చదరం సన్యాసినాయుడు, రైతు, కశింకోట

విద్యాభివృద్ధికి దోహదం



అమ్మ ఒడి ఆర్థిక సాయం మొత్తాన్ని పెంచుతూ వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ప్రకటించడం ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తున్నారు. దానిలో పాఠశాల నిర్వహణకు రూ.2 వేలు పోను రూ.13 వేలు అందిస్తున్నారు. ఇప్పుడు దాన్ని రూ.17 వేలకు పెంచడం వల్ల విద్యాభివృద్ధికి మరింత దోహదపడుతుంది.

–యల్లపు అరుణ, విద్యార్థి తల్లి, కశింకోట

రైతు భరోసాతో పెంపుతో మేలు



నేను మొదటి నుంచి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. గతంలో పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడాల్సి వచ్చేది. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల నుంచి క్రమం తప్పకుండా అన్నదాతలకు రైతు భరోసా అందిస్తూ అప్పులు చేసే పరిస్థితినుంచి కాపాడారు. తాజాగా పెట్టుబడి సాయం రూ.16 వేలకు పెంచుతూ మేనిఫెస్టోలో చేర్చడం ఆనందంగా ఉంది.

– ఆదారి వెంకట గణేష్, రైతు,తిమ్మరాజుపేట

మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత



వైఎస్సార్ చేయూత కింద ఏడాదికి రూ.18,750 చొప్పున సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తూవచ్చారు. 45 నుంచి 60 సంవత్సరాలవయస్సున్న మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకాన్ని కొనసాగిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ప్రకటించడం వల్ల మరింత మేలు జరుగుతుంది. మహిళలు మరింతగా ఆర్థికాభివృద్ధి సాధిస్తారు

–ఆబోతుల లక్ష్మి, మునగపాక

మేనిఫెస్టో అదిరింది



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో అదిరింది. జగన్ మేనిఫెస్టోపై ప్రజలకు ఎంతో నమ్మకం. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు అమలు చేయరు. కానీ జగన్ అలా కాకుండా అమలు చేసి చూపించారు. అమలు సాధ్యమయ్యే వాటినే జగన్ ప్రకటించారు. జగన్ మేనిఫెస్టోలో అన్ని హామీలు బాగున్నాయి. సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారు.

–ధూళి అప్పారావు, హరిపురం, రాంబిల్లి మండలం

జగన్ చెప్పాడంటే..చేస్తాడంతే...



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏదైనా చెబితే ఎంతకష్టసాధ్యమైనా తప్పని సరిగా నెరవేరుస్తారు.పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపికచేసి, వలంటీర్ల ద్వారా ఇంటివద్దకే పెన్షన్ ఇవ్వడం గొప్పవిషయం. పెన్షన్ రూ. 3 వేలు వరకు ఇస్తానని హామీ ఇచ్చి, అమలు చేశారు. ఇప్పుడు రూ.3,500 వేలు పెంచుతామని ప్రకటించారు. ప్రజలకు జగన్‌పైనే నమ్మకం ఉంది. –దబ్బీరు కామేశ్వరరావు,దిమిలి, రాంబిల్లి మండలం

అనకాపల్లి అభివృద్ధికి కృషి



ఉపాధి కూలీలతో అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్



చెరకాంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్

కశింకోట: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అనకాపల్లిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ తెలిపారు. మండలంలోని తీడ, చెరకాం, కన్నూరుపాలెం, సుందర్యపేట, అడ్డాం, జి. భీమవరం,ఏనుగుతుని గ్రామాల్లో శనివారం ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కూలీలు ప్రశంసనీయమైన సేవలందిస్తున్నారని చెప్పారు.రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలందరికి అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగా లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, పార్టీ మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యానాయుడు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, సర్పంచ్‌లు ఎస్.శివ, వెన్నెల దేముడు, ఎంపీటీసీ సభ్యులు కన్నూరు అచ్చియ్యమ్మ, అల్లం శంకరరావు, నరసింగబిల్లి పీఏసీఎస్ చైర్‌పర్సన్ గండి నాయుడుబాబు, స్థానిక నాయకులు రెడ్డి పోతురాజు, చిరికి సత్యనారాయణ, కచ్చళ్ల సత్తిబాబు, దుంగల నాయుడు, చిరికి పైడినాయుడు, కె.నాగమణి, బండారు వాసు, రేఖ నాగరాజు, రాయవరపు ప్రకాష్, రేఖ లక్ష్మి, లక్ష్మణరావు, దండునాయుడు, చేకూరి మహేష్, అప్పలకొండ, రాంపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్న దర్శకుడు నక్కిన త్రినాథ్



హోమం నిర్వహిస్తున్న సినీ దర్శకుడు నక్కిన త్రినాథ్

అనకాపల్లి: స్థానిక గవరపాలెం శతకంపట్టు కనకదుర్గమ్మవారిని ప్రముఖ సినీ దర్శకుడు నక్కిన త్రినాథ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు, లక్ష్మీ గణపతి హోమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రశాంతమైన వాతావరణలో సార్వత్రిక ఎన్నికలు జరగాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నిత్యావసర సరకులను త్రినాథ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు కాండ్రేగుల నాయుడు, చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, వ్యవస్థాపకుడు పి.వి.రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు



ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారిలో రామాలయం వద్ద ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మందపాటి సునీత జానకీరామరాజు దంపతులు



నెహ్రూచౌక్ వద్ద ప్రచారం నిర్వహిస్తున్న బొడ్డేడ లక్ష్మీనరసింహరావు

అనకాపల్లి: వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని 82వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత, పార్టీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు అన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారి, రామాలయం వద్ద శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమైన పథకాలను కొసాగిస్తున్నట్టు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాడి బోగలింగం, గొన్నబత్తుల వెంకటరమణ, దాడి సూరిబాబు, గైపూర్ రాజు, సుబ్బారావు, మల్ల బలరాం, శ్రీధరాల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వైద్యవిభాగం ఆధ్వర్యంలో...

82వ వార్డు పరిధిలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వైద్యవిభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారి పూడిమడక జంక్షన్, నెహ్రూచౌక్, రామచంద్రథియేటర్, గాంధీనగరం మెయిన్‌రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణమూర్తి దేవస్థానం చైర్మన్ కె.ఎం.నాయుడు, గవరకార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, పార్టీ నాయకులు మూనూరు శ్రీను, పిల్ల రాజు, గోపినాథ్, బొడ్డేడ కిరణ్, సాయి, కాండ్రేగుల రాంబాబు, మళ్ల బల్లరామ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో అన్ని వర్గాలకు మేలు

- పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ముమ్మర ప్రచారం



తులసీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

యలమంచిలి రూరల్: గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేశారని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని, అన్ని వర్గాలకు మేలు చేసిన వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని ఎంపీపీ బోదెపు గోవింద్,మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొర,పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం యలమంచిలి పట్టణంలో తులసీనగర్,పాతవీధి,ఎస్సీకాలనీ సహా పలు వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి, ముఖ్యంగా మహిళల నుంచి వారికి అపూర్వ స్పందన లభించింది. మే13న జరిగే పోలింగ్‌లో రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుపై వేసి రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనకు బాటలు వేయాలని నాయకులంతా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో యల్లపు నాగరాజు,మళ్ల కొండబాబు,మళ్ల జగన్,యల్లపు సూరి అప్పారావు, సూరిశెట్టి సూర్య, యల్లపు శేషు,బొత్స అప్పారావు,ఈరిగిల కోటి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలు కొనుగోలు చేస్తాం



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెంకట రమణ

అచ్యుతాపురం: పాఠకుల కోరిక మేరకు గ్రంథాలయాలకు కొత్త పుస్తకాలు కొనుగోలు చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.వెంకట రమణ తెలిపారు. స్థానిక గ్రంథాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం నుంచి రావాల్సిన సెస్‌ను చెల్లించాలని సంబంధింత అధికారులను కోరారు.గ్రంథాలయ నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి



మూలపేటలో ఉపాధికూలీలతో మాట్లాడుతున్న మార్కెట్‌కమిటీ డైరెక్టర్ చెల్లయ్యనాయుడు

మునగపాక: వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని మూలపేట మార్కెట్‌కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్యనాయుడు అన్నారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి. రమణమూర్తిరాజులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మూలపేటలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో శనివారం ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నారని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా దీవించాలని కోరారు.

కుమారపురంలో పార్టీ నేతలు కర్రి పెదబ్బాయి, పల్లెల ప్రకాశరావు, ముత్యాల భాస్కరరావు తదితరులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ప్రొటోకాల్ దర్శనాలు లేవు

- అంతరాలయ దర్శనాలూ రద్దు
- చందనోత్సవం రోజు సామాన్య భక్తులకు ప్రాధాన్యం
- విశాఖ కలెక్టర్ మల్లికార్జున

సింహాచలం: మే 10న సింహగిరిపై జరిగే వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేయనున్నట్టు కలెక్టర్ మల్లికార్జున చెప్పారు. ఆరోజు ఉదయం గంట మాత్రమే ఆచారం ప్రకారం దేవస్థానం ధర్మకర్తలు, దాతలు, జ్యుడీషియల్ వారికి అంతరాలయ దర్శన స్లాట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సింహగిరిపై శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్, సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తితో కలిసి చందనోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మల్లికార్జున వివరాలు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో చందనోత్సవం రోజు ప్రొటోకాల్ దర్శనాలు రద్దు చేశామన్నారు. గతేడాది ట్రాఫిక్ సంబంధించి వచ్చిన లోటు పాట్లపై సమీక్షించిన మీదట కొండదిగువ పార్కింగ్ పాయింట్లు పెంచనున్నట్టు తెలిపారు. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడానికి ఈ సారి 40 పెద్ద బస్సులతో పాటు మరో 40 మినీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

పకడ్బందీగా పాస్‌లు, టికెట్ల జారీ

ఉద్యోగుల వెహికల్ పాస్‌లు లిమిటెడ్‌గా జారీ చేయడంతో పాటు దర్శన టికెట్లు పకడ్బందీగా రూపొందించనున్నట్టు తెలిపారు. టికెట్ రెండు దశల్లో చెక్ చేశాలా ఏర్పాట్లు చేస్తామన్నారు.

భక్తులకు సౌకర్యాలు

క్యూలో ఉండే భక్తులు ఇబ్బంది పడకుండా 154 ప్రదేశాల్లో మంచినీరు అందించే ఏర్పాట్లు చేయనున్నట్టు వెల్లడించారు. అలాగే సేవా సంస్థలు, దేవస్థానం సహకారంతో పలు ప్రదేశాల్లో మజ్జిగ అందిస్తామన్నారు. గతేడాది ఎగ్జిట్ మార్గం నుంచి కూడా పలువురు వచ్చారని ఫిర్యాదులు రావడంతో ఆ ప్రాంతాల్లో ఒక ఐపీఎస్ అధికారి, రెవెన్యూ అధికారిని, దేవస్థానం అధికారిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దేవస్థానం ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థల వారికి రూ. 300 టికెట్ పెట్టి వారిని మధ్యాహ్నం 3 నుంచి 4గంటల లోపు రూ.1500 దర్శనం క్యూల్లో పంపించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4 నుంచి 5గంటలకు విభిన్న ప్రతిభావంతులకు దర్శనం కల్పిస్తామన్నారు.

15 కిలో మీటర్ల మేర క్యూ లైన్లు

ఉచితదర్శనం క్యూతో పాటు రూ.300, రూ.1000, రూ.1500 టికెట్లు ఉంటాయన్నారు. మొత్తం 15కిలోమీటర్ల మేర క్యూలైన్లలో బారికేడింగ్, షామియనాలు వేయడంతో పాటు ప్రతీ చోటా సీసీ కెమెరాలు, పోలీస్ , దేవదాయశాఖ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

టికెట్ల కుదింపు

గతసారి రూ.1000, రూ.1500 టికెట్లు పదివేల వరకు ఇచ్చామని, ఈ సారి 7వేలు మాత్రమే జారీ చేస్తామన్నారు. ఈసారి చందనోత్సవంకి లక్ష మంది కిపైగా భక్తులు వస్తారని అంచనాతో ఏర్పాట్లు చేయనున్నట్టు చెప్పారు. మే 2 నుంచి 7వ తేదీలోగా టికెట్ల విక్రయాలు ముగిసేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌తో పాటు కొన్ని బ్యాంకులు, దేవస్థానంలో టికెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ అడిషినల్ కమిషనర్ విశ్వనాథన్, జాయింట్ సీపీ ఫకీరప్ప, డీసీపీ సత్తిబాబు, నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులుపాల్గొన్నారు.

ఐదు గ్రామాల్లో పోలీసుల కవాతు

మాకవరపాలెం : ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఐదు గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. మండలంలోని భీమబోయినపాలెం, శెట్టిపాలెం, రాచపల్లి, మాకవరపాలెం, తామరం గ్రామాల్లో శనివారం ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐ రామకృష్ణారావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎవరి ప్రలోభాలకు, ఒత్తిడులకు, హెచ్చరికలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు భరోసా కల్పించేందుకే గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహిస్తున్నామన్నారు.

అకాల వర్షంతో ఉపశమనం

రోలుగుంట: పలు గ్రామాల్లో శనివారం కురిసిన అకాల వర్షానికి వాతావరణం చల్లబడి ప్రజలు ఉపశమనం పొందారు. సాయంత్రం 3:30 గంటల తర్వాత ఒక్కసారిగా వాతావరణం చల్లబడి మోస్తరు వర్షం పడింది. ఎండల నుంచి ఉపశమనం పొందారు.

తారు రోడ్డు పనులు ప్రారంభం



ఆరిల్లోవ అటవీప్రాంతంలో తారు వేస్తున్న దృశ్యం

గొలుగొండ: నర్సీపట్నం–కృష్ణదేవిపేట ప్రధానరోడ్డు మార్గంలో ఉన్న ఆరిల్లోవ అటవీప్రాంతంలో నిర్మాణం జరుగుతున్న రోడ్డుకు తారువేసే పనులు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ.6 కోట్లు నిధులు మంజూరు కాగా ఆరునెలల క్రితం మొదటి దశ పనులు చేయడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణానికి తారు వేస్తున్నట్లు ఆర్ అండ్‌బీ జేఈ ప్రసాద్ తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుండడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా 100 ఏళ్ల నాటి సమస్య ప్రస్తుతం పరిష్కారం కావడంతో ప్రజలు, వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయం చేసి ఎన్నో మంత్రి పదవులు పొందిన టీడీపీ నేత అయ్యన్న సైతం ఏమీ చేయలేక చేతులెత్తగా కేవలం ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పని చేసి ప్రజలకు ఎంతో అవసరం అయిన ఈ రోడ్డు నిర్మాణానికి ఎంతో కృషి చేసి నిధులు మంజూరు, అటవీశాఖఅనుమతులు తీసుకువచ్చిన పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మరో వారం రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేస్తున్నట్టు అధికారులు తెలుపుతున్నారు.

31 గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనులు

కె.కోటపాడు: మండలంలో 31 గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ఉపాధి పనులు చేస్తున్నట్లు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో అప్పలరాజు తెలిపారు. ఆర్లి, కె.సంతపాలెం, కె.కోటపాడు గ్రామాల్లో ఉపాధి పనులను శనివారం ఆయన పరిశీలించారు. వేసవి దృష్ట్యా పని ప్రాంతాల వద్ద చలువ పందిళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఫీల్డ్ అసిస్టెంట్లను ఇప్పటికే ఆదేశించామన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెలలో లక్ష పని దినాలను లక్ష్యం పెట్టుకోగా, లక్షా 20 వేలు కల్పించామన్నారు. వేతనదారులకు గరిష్టంగా రూ.300ల రోజువారీ వేతనం అందేలా పనులను కల్పిస్తున్నామని తెలిపారు. పని ప్రాంతాల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామన్నారు. ఉదయం 5 నుంచి 10.30 గంటల వరకూ పనులు చేపట్టడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చునని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు.

కాపురంలో చిచ్చుపెట్టిన వ్యక్తిపై కేసు

అనకాపల్లి: వివాహిత కాపురంలో చిచ్చుపెట్టిన కశింకోట మండలం తాళ్లపాలెం గ్రామానికి చెందిన చిన్ని నానికుమార్‌పై పట్టణ పోలీసులకు శనివారం ఫిర్యాదు అందింది. సీఐ జి.శంకరరావు వివరాల మేరకు... అనకాపల్లి మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో ఏడాదిగా వెంటపడి వేధిస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితురాలు తల్లిదండ్రులు ఈ ఏడాది ఫిబ్రవరిలో విశాఖకు చెందిన యువకుడితో వివాహం చేశారు. ఆమెకు వివాహమైన తర్వాత అతని భర్తతో పరిచయం పెంచుకున్న నానికుమార్ చెడుగా చెప్పాడు. దాంతో తన భార్యను పుట్టింట్లో వేదిలేశాడు. ఈ విషయంపై అనకాపల్లి కోర్టులో కేసు నడుస్తోంది. అయితే తన కుమార్తె కాపురంలో కలహాలు రేపిన నానికుమార్‌పై బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.